క్లుప్తంగా

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దు



సూచనలు చేస్తున్న ఎంఈవోలు సత్యనారాయణ, వరహాలబాబు

నాతవరం: విద్యార్థులకు సెమిస్టర్–2 పుస్తకా లు సకాలంలో అందించే బాధ్యత సీఆర్పీలదేనని ఎంఈవోలు –1, 2 ఓ. సత్యనారాయణ, కామి రెడ్డి వరహాలబాబు తెలిపారు. మండల కేంద్రం లో సోమవారం సీఆర్పీలతో అత్యవసర సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో లు మాట్లాడుతూ యుడైసీ ప్లస్ పెండింగ్ లో లేకుండా ఉపాధ్యాయులు చూసుకునేలా క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం మెనూ అమలు విషయంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. తుపాన్ల సమయంలో విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు చేపట్టాల న్నారు. సీఆర్పీలు పోలుపర్తి నాగేశ్వరరావు, వెం కటలక్ష్మి, గోవింద్, సత్యవేణి, కోఆర్డినేటర్లు శ్రీనివాస్‌నాయుడు, డి.సాంబ పాల్గొన్నారు.

భారీ వర్షంతో రైతుల హర్షం



మాకవరపాలెంలో భారీగా కురుస్తున్న వర్షం

మాకవరపాలెం: భారీ వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ కాసింది. అనంతరం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి భారీ వర్షం కురిసింది. గంటపాటు ఉరుములు, మెరుపులు, పిడుగు లతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో వరితోపాటు మెట్ట పంటలకు ఈ వర్షం మేలు చేసిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

రేపు సర్వసభ్య సమావేశం

మాకవరపాలెం: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్టు ఇన్ చార్జి ఎంపీడీవో సీతామహాలక్ష్మి తెలిపారు. నూతన సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం ప్రారంభం అవుతుం దని, అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదిక లతో హాజరు కావాలన్నారు.

నేటి నుంచి ఆధార్ క్యాంపులు

మాకవరపాలెం: ఈ నెల 22 నుంచి 25 వరకు ఆధార్ నమోదుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహి స్తున్నామని ఇన్‌చార్జి ఎంపీడీవో సీతామహాలక్ష్మి సోమవారం తెలిపారు. 22న బూరుగపాలెం ఉన్నత పాఠశాల, జంగాపల్లి యూపీ స్కూల్, కేజీబీవీ పాఠశాల, 23న మాకవరపాలెం, గిడుతూరు హైస్కూల్స్, జి.వెంకటాపురం యూపీ స్కూల్లో క్యాంపులు నిర్వహిస్తామ న్నారు. 24న మాకవరపాలెం జూనియర్ కళా శాల, వజ్రగడ, జి.కోడూరు హైస్కూల్స్‌లోను, 25న మాకవరపాలెం హైస్కూల్, పాపయ్యపా లెం, తూటిపాలలోని యూపీ స్కూళ్లలో క్యాం పులు ఏర్పాటు చేశామన్నారు. వీటిలో పిల్లలకు ఆధార్ నమోదు, ఏడేళ్లలోపు వారికి బయోమె ట్రిక్ అప్‌డేట్‌తోపాటు చిరునామా, ఫోన్ నం బర్ల మార్పు చేస్తారన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సీఐ గోవిందరావు



నర్సీపట్నం: టౌన్ సీఐగా జి.గోవిందరావు సోమవా రం ఉద్యోగ బాధ్యతలు చేప ట్టారు. ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వంద రోజుల తర్వాత ప్రాధాన్యం కలిగిన టౌన్ స్టేషన్‌కు సీఐని నియమించారు. గతంలో సీఐ గోవిందరావు నర్సీపట్నం టౌన్ తోపాటు పరిసర మండలాల్లో ఎస్సైగా విధు లు నిర్వర్తించారు. నర్సీపట్నం అసెంబ్లీకి ఇంటి లిజెన్స్ అధికారిగా పని చేశారు. సీఐకు ఈ ప్రాంతంపై సమగ్రమైన అవగాహన ఉంది. గోవిందరావుకు ఎస్సైలు రమేష్, ఉమామహే శ్వరరావు, స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అం దజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అగ్రి సెట్ ర్యాంకర్లకు అభినందనలు

నర్సీపట్నం: బి.ఆర్.వ్యవసాయ పాలిటెక్నిక్ కళా శాల విద్యార్థులు అగ్రిసెట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించారు. వీరికి కళాశాల యాజమాన్యం సోమవారం అభినందన సభ ఏర్పాటు చేసి సత్కరించింది. కళాశాల నిర్వాహకుడు శ్రీనివాస రావు మాట్లాడుతూ మంచి ర్యాంకులు సాధిస్తూ కాలేజీకి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తున్నారు. ఈ ఏడాది మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థు లకు అభినందనలు తెలియజేశారు. 2024 అగ్రి సెట్‌లో 48వ ర్యాంకు సాధించిన జ్యోతికి రూ.5 వేలు ప్రోత్సాహక బహుమతి ఇచ్చి సత్కరిం చారు. బీఆర్. ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్ మాట్లా డుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థు లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అగ్రికల్చర్ కళాశాల ప్రిన్సిపాల్ కార్తి పాల్గొన్నారు.

తుఫాన్‌పై అప్రమత్తం

- తుఫాను కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- అన్ని శాఖల అధికారులతో నర్సీపట్నం ఆర్డీవో రమణ సమీక్ష

నర్సీపట్నం: తుఫాన్ పొంచి ఉన్నందున అన్ని శాఖ ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో వి.వి.రమణ పేర్కొన్నారు. మున్సిపల్, పంచాయ తీరాజ్, విద్యుత్, ఆర్అండ్‌బీ, ఆరోగ్య, ఇరిగేషన్ శాఖల డివిజనల్ స్థాయి అధికారులతో ఆయన సమావేశమయ్యారు. తుఫాన్ ప్రభావిత ప్రాం తాల్లో తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం స్పష్ట మైన ఆదేశాలు జారీ చేసినందున అధికారులు సమ న్వయంతో పని చేయాలన్నారు. ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికా రులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణారావు, జిల్లా అదనపు వైద్యాధికారి జ్యోతి పాల్గొన్నారు.



అధికారులతో సమావేశమైన ఆర్డీవో రమణ

అత్యవసరమైతేనే బయటకు రావాలి

దేవరాపల్లి: కోస్తాంధ్రాలో మంగళవారం నుంచి ఈ నెల 24 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నిరాటంకంగా తాగునీటిని సరఫరా చేసేందుకు తగు ఏర్పాట్లు చేయాలని మండల, పం చాయతీ అధికారులను తహసీల్దార్ పి. లక్ష్మీదేవి ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున అత్యవసరమైతే తప్పా ప్రజ లెవ్వరూ బయటకు వెళ్లవద్దని, చెట్ల కింద ఉండొద్ద ని సూచించారు. రైవాడ జలాశయం నీటిని సైతం ఏక్షణంలోనైనా శారదా నదిలోకి విడుదల చేసే అవ కాశం ఉందన్నారు. ప్రజలెవ్వరూ నదిలోకి దిగే ప్రయత్నాలు చేయొద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల ఎదురైతే స్థానిక తహసీల్దార్ కార్యాల యంలోని ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ 7032521509 సంప్రదించాలని సూచించారు.

నదీ పరివాహక ప్రాంతాల్లో దండోరా

మాడుగుల రూరల్: తూర్పు మధ్య బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడనం మంగళవారం వాయు గుండంగా మారే అవకాశం ఉందని, ఈ దృష్ట్యా తన కార్యాలయంలో తుఫాన్ కంట్రోలు రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు కె. రమాదేవి సోమవారం తెలిపారు. 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందన్నారు. గ్రామాల్లో వీఆర్వోలు, వీఆర్ఏలను అప్రమత్తం చేశామన్నారు. మండలం లో పెద్దేరు, తాచేరు, ఉరకగెడ్డ పరివాహక గ్రామాలు ప్రజలను అప్రమత్తం చేస్తూ ముంద స్తుగా దండోరా వేయించామన్నారు. ఒంటరిగా వాగులు, గెడ్డలు దాటవద్దని విజ్ఞప్తి చేశారు.

పంట నష్టపోతే వివరాల సేకరణ

రోలుగుంట: వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోలు రూము ఏర్పాటు చేసినట్టు డిప్యూటీ తహసీల్దార్ శంకర్రావు తెలిపారు. రైతుల పంట నష్టాల సమాచార సేకరణ కోసం కంట్రోలు రూములో 24/7 సేవల కోసం 9177062337 నంబరు ఏర్పాటు చేశామన్నారు.

సహచరులను గౌరవిస్తే భవిష్యత్ బంగారం



మాట్లాడుతున్న ఎస్ఐ శివకార్తికేయన్

చోడవరం రూరల్: విద్యార్థి దశలో సహ విద్యార్థు లను అధ్యాపకులను గౌరవించడం అలవరచుకుం టే భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి ఎదగడానికి మార్గ మవుతుందని ఎస్ఐ శివకార్తికేయ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం మూడు యూనిట్ల ఆధ్వర్యం లో విద్యార్థులకు ర్యాగింగ్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధాన అతిథిగా పాల్గొన్న ఎస్ఐ మాట్లాడుతూ ర్యాగింగ్ నేరమన్న సంగతిని సీనియర్ విద్యార్థులు గమనించాలని సూచించారు. మొదటి సంవత్సర విద్యార్థులు తాము ర్యాగింగ్‌ను ఎదుర్కొన్నట్టయితే తక్షణమే ప్రిన్సిపాల్, అధ్యాప కులతోపాటు పోలీసు డిపార్ట్‌మెంట్‌ను ఆశ్రయిం చాలని కోరారు. సైబర్ క్రైమ్ చోటుచేసుకునే సం దర్భాలు, చిన్న వయసులో వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను , ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణం, అదుపుతప్పిన వేగంతో నడపడం వం టి ప్రమాదకర సంఘటనలను వివరించి విద్యార్థు లకు అవగాహన కల్పించారు. సదస్సును ప్రారం భించిన ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన ఏర్పరచుకో వాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వి.రత్నభారతి, డి.మాల్యాద్రి, బి.పి చ్చమ్మ, సీనియర్ ఉపన్యాసకులు ఎస్.ఎం. రఫీయుద్దీన్, హెచ్.సుధీర్, లక్ష్మీమంగమ్మ, జ్యోతి, టి.రాధాకృష్ణ, కృష్ణారావు, ఎస్.మల్లిబాబు, వెలక టేష్, హెచ్ఓడిలు రామలక్ష్మి, సరస్వతి, కోమల తదితరలు పాల్గొన్నారు.

గ్రామసభల్లో రెవెన్యూ సమస్యలకు పరిష్కారం



కె.కె.అగ్రహారంలో అర్జీలను స్వీకరిస్తున్న రీసర్వే డీటీ సూరి

కె.కోటపాడు: రీసర్వే–గ్రామసభల ద్వారా రెవెన్యూ సమస్యలకు పరిష్కారం లభించనున్నట్లు రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ సూరి అన్నారు. కె.కె.అగ్రహా రంలో సోమవారం రీసర్వే–గ్రామసభ నిర్వహించా రు. 11 రెవెన్యూ సంబంధిత సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. 15 రోజుల్లోగా వీటికి పరిష్కారం చూపనున్నట్లు ఆయన తెలి పారు. మండల సర్వేయర్ రామచంద్రమూర్తి, వీఆర్వో సునంద పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: జాలంపల్లి పంచాయతీ శివారు గొప్పులపాలెంలో సోమవారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఉప తహశీల్దారు కె. లక్ష్మయ్య, మండల సర్వేయర్ జగదీశ్, రీసర్వే డీటీ గణపతి రావు రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. 5 దరఖాస్తులు ఈ సదస్సులో అందించారు. వీఆర్వో వి. వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

చోడవరం: భోగాపురంలో రీ సర్వే- గ్రామసభను సోమవారం నిర్వహించారు. ఈ సభలో భూములు రీ సర్వేలో చోటుచేసుకున్న లోపాలను సవరించా లని, రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేయాలని మొత్తం 97 అర్జీలు అందాయి. తహసీ ల్దార్ రామారావు, డిప్యూటీ తహసీల్దార్ పి. సత్యనా రాయణ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

ఆరు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారు

కె.కోటపాడు: మాడుగుల నియోజకవర్గాన్ని అభివృ ద్ధిలో అగ్రగామిగా ఉండేలా చేసేందుకు కృషి చేయ నున్నట్లు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి తెలిపారు. మండలంలో పైడంపేట, మేడిచర్ల, ఆర్.వై.అగ్రహారం, ఎ.కోడూరు, చౌడువాడ, గొం డుపాలెం గ్రామాల్లో సోమవారం పల్లె పండగ కార్య క్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రూ.5.26 కోట్లతో చేపట్టనున్న సీసీరోడ్లు, డ్రైనేజీ, బీటీరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు సమకూరేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్ర బాబు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తారన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు రొంగలి మహేష్, సబ్బవరపు రామునాయుడు, మండల ఇంజనీర్ సుమతి, సర్పంచ్ లు రొంగలి రాఘవనాయుడు, పూడి వనజ, బొడ్డు అక్కునాయుడు, దాడి ఎరుకునాయుడు, బండారు కనక మల్లీశ్వరి, వంటాకు నారాయణమ్మ, జూరెడ్డి రాము, బండారు నరసింహనాయుడు, అవుగడ్డ సొం బాబు, రొంగలి అప్పలనాయుడు పాల్గొన్నారు.



శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు

గ్రామాల్లో అయ్యప్ప మాలధారణ

మాడుగుల రూరల్: విజయదశమి పండగ,, భవానీ భక్తులు మాలధారణ పూర్తి కావడంతో, ఇక అయ్యప్ప స్వామి భక్తులు గ్రామాల్లో మాలధారణ చేస్తున్నారు. తొలి మండల దీక్షకు విజయ దశమి తర్వాత గ్రామాల్లో అయ్యప్ప భక్తులు మాలధారణ చేశారు. గతంలో కంటే ప్రస్తుతం అయ్యప్ప మాలధారణ భక్తులు సంఖ్య గణనీయంగా తగ్గింది. కె.జె.పురం, మాడుగుల, వీరనారాయణం, ఎం. కోడూరు, తది తర గ్రామాల్లో అయ్యప్ప మాలలు వేశారు.



కె.జె.పురం శివాలయంలో మాలధారణలో అయ్యప్ప భక్తులు

వర్షాలతో రైతుల్లో ఆందోళన

రోలుగుంట: మండలంలో నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం కూడా వర్షం పడింది. అధిక వర్షాలకు వరి నాట్ల ప్రారంభంలో కొమరవోలు, పడాలపాలెం, అడ్డసరం, రోలుగుంట ఆవ సమీపంలో నడి చెరువు కింద 67 ఎకరాల విస్తీ ర్ణంలో ముంపునకు గురై పాడయ్యాయి. ఆ తర్వాత వరి పొలాల్లో నీటి నిల్వల వల్ల పంటకు తెగుళ్ల ఆశించి దెబ్బ తిన్నాయి. పిచికారీ చేసి వాటిని నియంత్రించే పనుల్లో మండల రైతాంగం నిమగ్నమైంది. ఈ నేప థ్యంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభా వానికి రైతులు సాగు చేసుకున్న కంది పంట పూర్తిగా దెబ్బతింది. తాజాగా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాలు కురిస్తే పంటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.



రోలుగుంటలో కురుస్తున్న భారీ వర్షం

దబ్బకుంటు రహదారిలో పిచ్చిమొక్కలు

మాడుగుల రూరల్: కె.జె.పురం నుంచి దబ్బకుంటు ఆర్అండ్‌బీ రహదారిలో పిచ్చిమొక్కలతో వాహనదారులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మూడు కిలోమీటర్లు పూర్తిగా జంగిల్ పేరుకుపోయింది. దాంతో వడ్డాది నుంచి గరికబం ద రహదారి పూర్తిగా గోతులమయం కావడం వల్ల పై గ్రామాల ఆర్అండ్‌బీ రోడ్డులో మాడుగుల వెళ్లే ప్రయాణికులు నిత్యం ఇక్కట్లు పడుతున్నారు. ఆర్అం డ్‌బీ అధికారులు స్పందించి జంగిల్ తొలగించాలని కోరుతున్నారు.

చురుగ్గా నూకాంబిక ఆలయ నిర్మాణం



ఆలయ నిర్మాణ పనులు చేస్తున్న కూలీలు

రోలుగుంట: నూకాంబిక ఆలయ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. స్థానిక ఆలయం శిథిలా వస్థకు చేరిన నేపథ్యంలో భక్తులు, దాతలు సాయం తో ముస్లిబ్ కుటుంబీకులు నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. రెండు వారాలుగా ఈ పనులు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటి వరకూ ఆలయం లేక భక్త లకు పొరుగు గ్రామాలకు వెళ్లే పరిస్థితి ఉండేది. స్థా నికంగానే ఆలయ నిర్మాణం జరగడంపై భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దాతలు సాయమం దించి సహకరించాలని కమిటీ కోరుతోంది.

నవగ్రహ గుడి నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపనలో పాల్గొన్న నాయకులు

బుచ్చెయ్యపేట: దిబ్బిడి గ్రామంలో మాణిక్యాంబ సమేత రామలింగేశ్వరస్వామి శివాలయం దగ్గర నవగ్రహ ఆలయ నిర్మాణానికి సర్పంచ్ పెదిరెడ్ల మాణిక్యం, వైస్ ఎంపీపీ గొంపా చినబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. ఆలయ అర్చ కుడు సన్యాసిరావు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తి చేసి నవగ్రహ విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తుల పూజలకు అనువుగా ఉండేలా చేస్తామని ఆలయ సిబ్బంది తెలిపారు. కేపీ అగ్ర హారం సర్పంచ్ గోపిశెట్టి శ్రీను, వైస్ సర్పంచ్ రామారావు పాల్గొన్నారు.

కొవ్వూరులో గౌరీపరమేశ్వర ఉత్సవ ఏర్పాట్లు



ఉత్సవాలకు సిద్ధమైన గౌరీపరమేశ్వరులు

రోలుగుంట: కొవ్వూరు లో గౌరీపరమేశ్వర ఉత్సవాలకు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఉత్స వ కమిటీ ఏర్పాట్లు చేసింది. ఏటా కార్తీక మాసం ప్రారంభానికి ముందు వరి పంట ఈనిక దశలో గ్రామస్తు లు ఉత్సవాన్ని నిర్వహి స్తుంటారు. పంటలు బాగా పండాలని పూజలు చేస్తుంటారు. ఇందులో భాగంగా భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఉత్సవ స్థలంలో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా రైతులు తమ పొలాల్లో వరి పంట దుబ్బులను తీసుకొచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేసు కోవాలని ఉత్సవ కమిటీ కోరింది.

దుర్గా పోలిపిల్లమ్మకు ప్రత్యేక అలంకరణ



మాడుగుల: స్థానిక నవర వీధిలో వెలసిన దుర్గా పోలిపిల్ల మ్మను ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో సోమవారం నగలు, పూలతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అధిక సం ఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి శైలజ

కె.కోటపాడు: ఇంటి పరిస రాల్లో మురుగు నిల్వలు లేకుం డా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని లంకవానిపాలెం పీహెచ్‌సీ వైద్యా ధికారి శైలజ తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్‌లో భాగంగా సోమవారం కొరు వాడ జగన్నాథపురంలో 96 మందికి సాధారణ వైద్యంతో పాటు ఆరుగురు గర్భిణులను పరీక్షించారు. ప్రసవాలను ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే చేయించుకోవాలని సూచించారు. మురుగు లేకుండా చూసుకుంటే, దోమల వ్యాప్తి చెందకుండా ప్రజలు ఆరోగ్యం ఉంటారని వైద్యాధికారి తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ సన్యా సిరావు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లా సైన్స్ ఫెయిర్‌లో తెనుగుపూడి విద్యార్థుల ప్రతిభ

జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక

దేవరాపల్లి: జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో తెనుగు పూడి డాక్టరు బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యా లయం విద్యార్థులు విశేష ప్రతిభ చాటారు. జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్‌కు అర్హత సాధించారు. యల మంచిలి మండలం కొక్కిరాపల్లిలోని గురుకుల విద్యాలయంలో జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఈ నెల 18న జరిగింది. ఇందులో తెనుగుపూడి గురుకుల టెన్త్ విద్యార్థులు రామచరణ్, భవానీ ప్రసాద్ ఐటీ ఒకేషనల్ విభాగంలో స్పెషల్ అచీవ్‌మెంట్ అవార్డు సొంతం చేసుకున్నారు. భూమి ఉపరితల వాతావర ణంలో తక్కువ రేడియేషన్ ద్వారా మానవులను, జంతువులను, పక్షులు తదితర జీవరాసుల జీవిత కాలంలో పెంపొందించే అంశంపై తయారీ చేసిన ప్రాజెక్టుకు అవార్డు అందుకున్నారు. విద్యార్థులను ఒకేషనల్ ఐటీ ఇన్‌స్ట్రక్టర్ లక్ష్మణ్‌ను ఉమ్మడి విశాఖ జిల్లా గురుకుల విద్యాలయాల కోఆర్డినేటర్ ఎస్. రూపావతి, స్థానిక ప్రిన్సిపాల్ పి. రఘు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇరటా నర్సింహమూర్తి ప్రత్యేకంగా అభినందించారు.



సైన్స్ ఫెయిర్‌లో అవార్డు సొంతం చేసుకున్న ప్రాజెక్టుతో తెనుగుపూడి గురుకుల విద్యార్థులు

పంచాయతీల అభివృద్ధిపై దృష్టి

ఎంపీపీ రాజారామ్

మాడుగుల: మండలంలో పంచాయతీల అభివృ ద్ధికి కార్యదర్శులు దృష్టి సారించాలని ఎంపీపీ తాళ్ల పురెడ్డి వెంకట రాజారామ్ అన్నారు. సోమవారం ఆయన ఎంపీడీవో సమావేశ మందిరంలో పం చాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బదిలీపై కొత్తగా వచ్చిన పంచాయతీ కార్యదర్శులు పం చాయతీ సిబ్బందికి జీత భత్యాలకు ఇబ్బంది లేకుం డా ఈ నెల 25వ తేదీ నాటికి ట్రెజరీలో బిల్లులు అం దజేయాలన్నారు. ఎంపీడీవో కొంకి అప్పారావు మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీకి పాత కార్యద ర్శులు పేరుమీద ఉన్న బ్యాంకు ఖాతాతో పాటు ఇతర లావాదేవీలు మార్పు చేసుకుని పింఛన్లు అం దజేయడానికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రాజారామ్

చెరువు ఆక్రమణలు తొలగించాలి

మాకవరపాలెం: చెరువు ఆక్రమణలు తొలగిం చాలని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి కోరింది. మాకవరపాలెంలో 171 సర్వే నంబర్‌లో కలిశెట్టివాని చెరువు విస్తీర్ణం 8.68 ఎకరాల్లో ఉం డగా, నాలుగు ఎకరాలకుపైగా ఆక్రమణలకు గురైం దని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రతినిధులు సోమవారం డీటీ సోమశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మరిచర్ల కృష్ణమూరినాయుడు మాట్లాడుతూ కలిశె ట్టివాని చెరువులోని ఆక్రమణలను తక్షణం తొలగిం చాలన్నారు. ఈ ఆక్రమణలతో ఆయకట్టు రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సమితి విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడు సీతారాం, విజయన గరం అధ్యక్షుడు గోపాలరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతా శర్మ, కార్యదర్శి మురళి, కో కన్వీనర్ పాపా రావు పాల్గొన్నారు.



డీటీ సోమశేఖర్‌కు వినతిపత్రం ఇస్తున్న సమితి ప్రతినిధులు

అమర వీరులకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



విజేత విద్యార్థులకు బహుమతుల ప్రదానం

మాకవరపాలెం: తూటిపాల ప్రాథమికోన్నత పాఠ శాలలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమవారం అమర వీరుల చిత్రపటా లకు ఘన నివాళులర్పించారు. అనంతరం హెచ్ ఎం.రాము మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న చైనా ట్రూప్స్‌తో జరిగిన యుద్ధంలో భారత సైనికు లు ప్రాణాలర్పించారన్నారు. ఈ నేపథ్యంలో భారత సైనికుల ధైర్య సాహసాలకు ప్రతీకగా అమరవీరుల సంస్మరణ దినం జరుపుకుంటున్నామన్నారు. దేశ రక్షణలో సేవలందిస్తున్న సైనికులను గౌరవించా లని విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులు లోవరాజు, నారాయణరావు, సంతోషి పాల్గొన్నారు.

చోడవరం రూరల్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని సోమవారం స్థానిక పోలీసు స్టేషన్లో నిర్వహించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.అప్పలరాజు, ఎస్ఐ బి.నాగకార్తీక్ విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అధికారులు, సిబ్బంది సేవలను కొనియడారు. దీంట్లో భాగంగా వెంకన్నపాలెంలో రాజు ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధి బి.అప్పలరాజు విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు సీఐ, ఎస్ఐ బహుమతులు అందజేశారు. వ్యాస రచన పోటీలో ఉషోదయ కళాశాల విద్యార్థులు వి.సంకీర్తన, ఎ.ని త్యసంతోషిణి, సింధుశ్రీ వరుసగా ప్రథమ, ద్వి తీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. క్విజ్ పోటీలో ఉషోదయ కళాశాల విద్యార్థుల బృం దం ఎ.నిత్యసంతోషిణి, సిహెచ్.సింధుశ్రీ ప్రథమ, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎస్. రామకృష్ణ, పి.నాగదుర్గాభవాని ద్వితీయ, వై.త్రి వేణి, వి.సంకీర్తన బృందం తృతీయ బహుమతు లను అందుకున్నారు. ''సమాజ సంక్షేమం కోసం పోలీసులే అవసరం లేదు..ఎవరైనా సరే ప్రజల సం క్షేమాన్ని కోరుకునే వాడే నిజమైన పోలీస్ అవు తాడు'' అంటూ శ్రీవిజ్ఞాన్ కళాశాల విద్యార్థిని జి.భవానీ కొటేషన్ ఉత్తమ సూచన అవార్డును అం దుకుంది. విజేతలను, పోటీలలో పాల్గొన్న విద్యార్థులను సీఐ అప్పలరాజు అభినందించారు.




కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్‌లో నివాళులర్పిస్తున్న పోలీసులు

గొలుగొండ: కృష్ణదేవిపేట, గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం పోలీసుల అమరవీ రుల సంస్మరణ దినం నిర్వహించారు. విధి నిర్వహ ణలో ప్రాణాలర్పించిన వారికి పూలమాలలతో కృష్ణ దేవిపేట, గొలుగొండ ఎస్ఐలు తారకేశ్వరరావు, రామారావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎస్ ఐలు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ప్రతీ పోలీసు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రజలు, పోలీసుల మధ్య స్నేహభావం కలిగి ఉన్నప్పుడే గ్రామాల్లో మంచి వాతావరణం కలిగి ఉంటామని తెలిపారు.

జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌లో సత్తా

రోలుగుంట విద్యార్థులకు నాలుగు పతకాలు

రోలుగుంట: స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిం చిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో రోలుగుంట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఇక్కడ నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠ శాల నుంచి ఆరుగురు విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో బి.స్నేహ వెయిట్ లిఫ్టింగ్‌లో రజతం, పవర్ లిఫ్టింగ్‌లో కాంస్యం, 61 కేజీల విభాగం వెయిట్ లిఫ్టింగులో పి.రామ్‌చరణ్ రజతం, 49 కేజీల విభా గంలో సింహాద్రికి రజత పతకాలు లభిం చాయి. వీరితోపాటు ఇంగ్లిష్ టీచర్ నాగజ్యోతిని హెచ్‌ఎం ప్రసాద్, సిబ్బంది అభినందించారు.



విద్యార్థులతో రోలుగుంట ఆంగ్ల టీచర్ నాగజ్యోతి